

2లో

# వైభవంగా దత్త చండీయాగం








2లో

## 7న సిఐటియు రాష్ట్ర మహాసభలు బహిరంగ సభను

# జయప్రదం చేయండి

సెంటర్ ఆఫ్ ఇండియాన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్తు ప్రణాళిక రూపొందించేందుకు ఈ మహాసభలు జరుగుతున్నాయనీ మహాసభల బహిరంగ సభలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్మిక వర్గం జయప్రదం చేయాలని సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ పిలుపునిచ్చారు. ఈరోజు శ్రామిక భవన్లో జరిగిన సీఐటీయూ పారిశ్రామి క్లస్టర్ కమిటీ సమావేశంలో పోస్టర్ ఆవిష్క రించడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కార్మిక ప్రజా పోరాటాల సారథి సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) తెలంగాణ రాష్ట్ర ఐదో మహా సభలు ఈనెల 7 నుంచి 9 వరకు మెదక్ లో జరగనున్నాయని గత కార్యక్రమాలు చర్చించి భవిష్యత్తు ఉద్యమాలు పోరాటాలను రూపొందించేందుకు ఈ మహాసభలు జరుగు తున్నాయనీ, భవిష్యత్తులో మరిన్ని ఉద్య మాలు పోరాటాలు కార్మికుల హక్కుల పరిరక్షణకు జరుగుతాయని అందుకోసం నిర్వహించే ఈ మహాసభల బహిరంగ సభలో కార్మిక వర్గం ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

జహీరాబాద్, (ప్రజా జ్యోతి న్యూస్)



## సర్పంచ్ పీఠానికి

# యువతే పోటీ

- మొదటి విడతలో సర్పంచ్ నామినేషన్లు 2605
- వార్డు సభ్యుల నామినేషన్లు 12896
- రసవత్తరంగా మారనున్న పల్లె పోరు
- ప్రలోభాలకు తెరలేపుతున్న నాయకులు
- సరుకూ సరంజామంతో అభ్యర్థులు రెఢీ
- రెండో విడత నామినేషన్ల ప్రక్రియ షురూ

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పంచాయతీ సమరం రానే వచ్చింది. ఈ సారి సర్పంచ్ పీఠానికి భలే క్రేజ్ వచ్చింది. ముఖ్యంగా యువతే పోటీలో ముందున్నట్టు చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో 459 గ్రామ పంచాయతీలకు గాను 2605 సర్పంచ్ నామినేషన్లు నమోదయ్యాయి. ఇకపోతే వార్డు సభ్యుల నామినేషన్లకూ కొదవ లేదు. ఉమ్మడి జిల్లాలో 12896 వార్డు సభ్యుల నామినేషన్లు నమోదయ్యాయి. దీంతో మొదటి విడతలో పంచాయతీ సమరం చాలా రసవత్తరంగా మారనున్నదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకోవాల్సిందిగా ప్రత్యర్థులకు నయానో, భయానో సూచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు దామోదర రాజనర్సింహ, డాక్టర్ వివేక్ వెంటకస్వామి, పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తమ పార్టీ మద్దతిచ్చిన అభ్యర్థులు గెలువాలనే వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇటు అభ్యర్థులతోపాటు అటు రాజకీయ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు సిద్ధమయ్యారు. గత రెండేండ్లుగా ప్రత్యేకాధికారుల పాలనలో కొనసాగిన గ్రామ పంచాయతీలు ఇక సర్పంచ్‌ల పాలనలోకి అడుగిడనున్నాయి. ఇక గ్రామ పంచాయతీలు సర్పంచ్‌ల పాలనలో కళకళలాడనున్నాయి.

మెదక్ (ప్రజాజ్యోతి)



## అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు చష్మోద్దీన్

## బీఆర్ఎస్ శేకపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**జహీరాబాద్, డిసెంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని వీడి మండల నాయకులు మొహమ్మద్ చష్మోద్దీన్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజిమోద్దీన్ సమక్షంలో గులాబీ ఖండువ కప్పుకొన్నారు. అనంతరం గ్రామ బీఆర్ఎస్ నాయకులతో, గ్రామస్తులతో కలిసి హాజరత్ షేక్ శహబుద్దిన్ దర్గాను దర్శించుకొని పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెళ్లి గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ చష్మోద్దీన్ హస్తం పార్టీని వదిలి బీఆర్ఎస్ పార్టీలో చేరి సర్పంచ్ గా నామినేషన్ వెయ్యడం ఆసక్తికరంగా మారింది. ఈ సందర్భంగా నామినేషన్ దాఖలు చేసిన మొహమ్మద్ చష్మోద్దీన్ మాట్లాడుతూ గత 20 సం.రాలకు పైగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉంటే కనీసం తమను పట్టించుకున్న పాపం లేదని, పార్టీలో తమను విస్మరించినందునే పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. చష్మోద్దీన్ గులాబీ పార్టీలో చేరికతో గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి అనుకల వాతావరణం అని విశ్లేషకులు భావన. రాబోయే రోజుల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య గ్రామంలో నువ్వా నేనా అన్నట్టు పోటీ ఉండే అవకాశం ఉందని రాజకీయ నాయకులు చర్చించుకుంటున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ గడ్డమీది చిన్నారెడ్డి, మాజి ఉప సర్పంచ్ మహెబూబ్ ఖాన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు అజిమోద్దీన్, నాయకులు మొహమ్మద్ షౌకత్ అలీ, మొహమ్మద్ ఖలేద్, కుసంగి షేక్ అహేమద్, సాదిక్ అలీ, శహబుద్దిన్ సదర్, గౌసోద్దీన్ మసుల్దర్, మొహమ్మద్ సైఫుద్దిన్, కలిమోద్దీన్ బాల్కి, మల్లికార్జున్ లింగాయత్, మొహమ్మద్ కలిమ్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## 7న సిఐటియు రాష్ట్ర మహాసభలు బహిరంగ సభను జయప్రదం చేయండి

**జహీరాబాద్, డిసెంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )**ఒకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికు లను పూర్తిగా బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని అందులో భాగంగానే కార్మిక చట్టాలను రద్దు చేసేసి లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని, ఈ లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేక విధానాలకు నిదర్శనమని తక్షణమే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల సీఐటీయూ యూనియన్ల నాయకులు రాజి రెడ్డి నరేష్ మహేశ్వర్ గణేష్ నారాయణ సందీప్ రెడ్డి కిరణ్ పాషా శివరామరావు బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

### గులాబి కండువా వేసి శ్రీకాంత్ ను పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి




**మెదక్ రామాయంపేట ( ప్రజాజ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెపల్లెనా గులాభి జెండా రెప రెప లాడుతుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా రామాయంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్

బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శ్రీకాంత్ గౌడ్ గులాభి కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన పద్మదేవేందర్ రెడ్డి. అనంతరం పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పార్టీలోనే పదేండ్ల కాలంలో రాష్ట్రం అభివృద్ధి దశలో ఉందన్నారు. పల్లె పల్లెనా ఆధినేత కేసీఆర్ నిధులతో అభివృద్ధి జరిగిందన్నారు. అభివృద్ధి అంటేనే బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్. పార్టీ వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్న ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా గ్రామీణ ప్రాంతాలకు అందలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయదుందుబి మోగిస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీల పేరిట ప్రజలను బురిడి కొట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికి ఒక్క గ్యారంటీ కూడా సరిగా అమ్మలు కాలేదన్నారు. కాంగ్రెస్ ను నమ్మి మరోసారి మోసపోవద్దని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ పిఎసిఎస్ చైర్మన్ బాపురెడ్డి, నిజాంపేట్ పట్టణ పార్టీ అధ్యక్షులు చల్మెటి. నాగరాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజిజ్, మాజీ సర్పంచ్ తిరుమల్ గౌడ్,నాయకులు రామ గౌడ్, రంజిత్ గౌడ్, మావురం. రాజు తదితరులు ఉన్నారు.

# వైభవంగా దత్త చండీయాగం

### అంకురార్పణ చేసిన పీఠాధిపతులు

### వైదిక సారథ్యం వహించిన పండితులు

### యాగంలో పాల్గొన్న 108 మంది రిత్వికులు

### యజ్ఞానికి హాజరైన దంపతులు



**జహీరాబాద్, డిసెంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి క్షేత్రంలో ఈనెల 4 మార్గశిర పౌర్ణమి దత్తాత్రేయ జయంతి సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి, ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం ఆధ్వర్యంలో 21 యజ్ఞ గుండమూలలో శ్రీ దత్తాత్రేయ యజ్ఞం, 5 గుండములలో యజ్ఞములతో త్యాయాహ్నిక శ్రీ చండి హెూమాన్ని వైదిక మంత్రాలతో శాస్త్రోత్తంగా ప్రారంభమైంది. ఉదయం 10:24 గంటలకు ఆశ్రమ పీఠాధిపతులు యజ్ఞ వాటికలో వేదోక్తంగా ఈ క్రతువును ప్రారంభించారు. తొలి రోజు శ్రీ దత్త, చండీ మహాయాగం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. గురు పూజతో ప్రారంభమై గణపతి పూజ, పుణ్యా హవచనం, రుత్విక్ వరణం, మంటపారాధన, ఆవాహిత దేవపూజ, శ్రీ యంత్రపూజ, శ్రీ చండీ పారాయణం, మహామంగళ హారతితో మధ్యాహ్నం 4: 05 కు పూర్ణాహుతితో తొలి రోజు యజ్ఞం భక్తిశ్రద్ధలతో ముగిసింది. శ్రీ దత్త, గాయత్రి మంత్రాలతో బర్దిపూర్ పరిసర ప్రాంతాలు భక్తిపార వశ్యంతో ప్రతిధ్వ నించాయి. యాగానికి సుమారు 100 మంది దంపతులు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు హాజరై శ్రీ దత్తాత్రేయ స్వామి వారి దర్శించు కున్నారు. 3 రోజులపాటు యాగం కొనసాగ నుంది. జహీరాబాద్ డిఎస్పి సైదా సిబ్బంది పూజలకు హాజరై మొక్కులు చెల్లించు కున్నారు.



## ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన. ఏర్పాట్లపై సంతృప్తి. సంగారెడ్డి జిల్లా అడనపు కలెక్టర్ చంద్రశేఖర్.

కల్హే ర్. 2. డిసెంబర్ట ప్రజా జ్యోతి..
సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఏర్పాట్లను సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేజ్-1, స్టేజ్-2 అధికారులతో సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలని తెలుపడం జరుగుతుంది ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ వెంట ఎంపీడీవో మహేష్ కుమార్, కల్హే ర్.ఎస్సై రవి గౌడ్, ఎం పీ.ఈ.వో. కృష్ణకుమార్ తదితర ఉన్నతాధికారులు ఉన్నారు

## నామినేషన్లు పకడ్బందీగా నిర్వహించాలి: సబ్ కలెక్టర్ చంద్రశేఖర్



**సిర్గాపూర్ డిసెంబర్02(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో రేపు నిర్వహించే మూడో విడత నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ చంద్రశేఖర్ మంగళవారం అన్నారు. స్థానిక మండల పరిషత్లో రెండు కౌంటర్లు, పక్కనే ఉన్న రైతు వేదిక కేంద్రంలో నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ శారద సబ్ కలెక్టర్ ఉమ హారతిని చెప్పారు. నామినేషన్ హాల్లో అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరికి మాత్రమే అనుమతి ఇవ్వాలని స్టేజ్ 1 అధికారులకు సూచించారు.

# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

## ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అవగాహనలో జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 2:** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రారంభమైన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు, పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థులు మరియు 50 మంది సీనియర్ సిటిజెన్స్ పాల్గొని సైబర్ నేరాలతో సంబంధమైన వివిధ ప్రమాదాలపై అవగాహన పొందారు. అవగాహన సదస్సులో మాట్లాడిన జిల్లా ఎస్పీ , సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఇటీవల పెరుగుతున్న డిజిటల్ అరెస్ట్, పోలీసుల పేరుతో బెదిరింపులు, కస్టమ్స్/కోరియర్ మోసాలు, బ్యాంక్ కె వై సి అప్డేట్ పేరుతో ఓటీపీ అడగడం వంటి స్కామ్లకు లొంగవద్దని హెచ్చరించారు.ఎస్పీ మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం, పాస్వర్డ్లు, బ్యాంక్ ఖాతా నంబర్లు, డెబిట్/క్రెడిట్ కార్డు వివరాలు, ఎటిఎం పిన్, ఓటీపీ లను ఎలాంటి పరిస్థితుల్లోనూ ఎవరికీ ఇవ్వొద్దని తెలిపారు. ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం 6 వారాల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించ బడుతుందని తెలిపారు.అపరిచిత లింక్లు, అనుమానాస్పద మెసేజ్లు, తెలియని ఈమెయిల్ అటాచ్మెంట్లను క్లిక్ చేయకూడదని తెలిపారు.

డిజిటల్ అరెస్టు అని బెదిరించడం పూర్తిస్థాయి మోసమని, చట్టం ప్రకారం అరెస్టు విధానాలు స్పష్టంగా ఉంటాయని, ఫోన్ ద్వారా ఎవరూ అరెస్ట్ చేయలేరని వివరించారు.డబ్బును బదిలీ చేయమని ఒత్తిడి చేసే కాల్స్, వీడియో కాల్ ద్వారా భయపెట్టి డబ్బు దోచుకునే కొత్త పద్ధతులను కూడా విద్యార్థులకు వివరించా రు.మోసానికి గురైనట్లు అనిపించిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 నెంబర్కు కాల్ చేయాలని, అలాగే www.cybercrime.gov.in పోర్టల్ ద్వారా ఆన్లైన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. గోల్డెన్ అవర్ ఇచ్చే ఫిర్యాదుల ద్వారా ఆర్థిక నష్టాన్ని తగ్గించుకో వచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, డియస్పి లు సుభాష్ చంద్ర బోస్, నరేందర్ గౌడ్, ప్రసన్న కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉస్సేన్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సీనియర్ సిటిజెన్స్, విద్యార్థులు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.









# అంజా గౌడ్కు ఉద్యమాలతోనే రాష్ట్ర ఉపాధ్యక్షులుగ ఎన్నుకోవడం అభినందనీయం

## సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింలు

**నారాయణఖేడ్ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి )**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన అంజా గౌడ్ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగ ఎన్నికైన అభినందనీయమన్నారు. అంజా గౌడ్ కు ఉద్యమ వందనాలు తెలుపుతున్నానని తెలిపారు. కల్లుగీత కార్మిక సంఘ%శీ% తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన అంజా గౌడ్ కి శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేటలో గత నెల 28, 29,30, ( నవంబర్ 2025) తేదీలలో జరిగిన తెలంగాణ కల్లుగీత సంఘం రాష్ట్ర నాలుగో(4) మహాసభ లో కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డిజిల్లా ఉపాధ్యక్షుడి గా ఉన్న అంజా గౌడ్ ని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం కమిటీ సభ్యుడిగా కమిటీ ఆమోదంతో ఎన్నుకోవడం గర్వంగా ఉందన్నారు. ఇకముందు కార్మికుల సేవలో నిమగ్నై నిరంతరం సేవలందించాలన్నారు. అనంతరం అంజా గౌడ్ కు సన్మానించి సి ఐ టి యు కార్మిక రంగాల బుక్కును బహుమతిగా ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసిపిఎం ఏరియా కార్యదర్శి రమేష్, కె వి పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కె నర్సింలు,రాములు తదితరులు పాల్గొన్నారు.





## నామినేషన్ల ప్రక్రియా పై ఎస్సై మహేష్ హెచ్చరిక

**సిర్గాపూర్ డిసెంబర్ 02(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రం, మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎలక్షన్ అభ్యర్థులకు ఎస్సై మహేష్ ముఖ్య సూచన. 03 నుండి మూడో విడత నామినేషన్ల ప్రక్రియ మొదలవుతున్న సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, నామినేషన్ సెంటర్ వద్ద నుండి 100 మీటర్ దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, నామినేషన్ సెంటర్ నుండి 100 మీటర్ దూరం లోపలకి అభ్యర్థితో పాటు ఇద్దరు తప్ప ఎవరిని లోనికి అనుమతి లేదని, ర్యాలీలు, ఊరేగింపులు తహసీల్దార్ అనుమతి తీసుకొవల్సింది, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సర్వేలన్స్ టీమ్స్, పోలీసు, టాస్కోర్స్ టీమ్స్ తిరుగుతయాని, ఎవరైనా ఏమి కాదులే అని ఉల్లంఘన చేస్తే కేసులు తప్పవని , ఒక ఎలక్షన్ కేసు నమోదు అయితే ఇబ్బందులు తప్పవని జాగ్రత్తగా ఉండాలని ఎస్సై మహేష్ ప్రజలకు హెచ్చరిక.

## పరిసరాల పరిశుభ్రతతో భద్రతా చర్యలు బలోపేతం

### విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్

**తూప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 02**ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ ఏఈ వెంకటేష్ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి ప్రాంతంలో మైసమ్మ ఆలయం మరియు టాటా కాఫీ ఇండస్ట్రీ సమీపంలో విద్యుత్ శాఖ సిబ్బంది ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌ఫార్మర్ యార్డ్ పరిసరాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించడం, చెత్తను పూర్తిగా క్లియర్ చేయడం జరిగింది. యార్డ్ స్వచ్ఛతతో ప్రమాదాలను నివారించడంతో పాటు, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ఉండేందుకు ఈ చర్యలు ఎంతో ఉపయోగకరమని ఏఈ వెంకటేష్ తెలిపారు.



# ఎయిడ్స్ రహిత జిల్లాగా నిలుపుదాం






### డీఎంహెచ్వో డా. శ్రీరామ్

**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 2:** ఎయిడ్స్ అంతమే మన పంతంగా ముందుకుసాగాలని డీఎంహెచ్వో డా. శ్రీరామ్ పిలుపు నిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాలన్నీ ఘనంగా నిర్వహించింది. ముందుగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎయిడ్స్ అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ ఎయిడ్స్ నియంత్రణకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. ఎయిడ్స్‌ను పూర్తిగా నిర్మూలించడం మన చేతుల్లోనే ఉందని, సురక్షితమైన లైంగిక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధి బారిన పడకుండా ఉంటామన్నారు. ఉచితంగా పరీక్షలు, మందులు అందజేస్తున్నాయన్నారు. ఇది అంటూ వ్యాధి కాదనీ, బాధితుల పట్ల వివక్ష చూపరాదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ ఎస్ డా. శివదయాల్, ప్రోగ్రాం. ఆఫీసర్ డా.హరి ప్రసాద్, ఏపీఎంవో శంకర్, ఏఎన్ఏంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు





### సీఈవో ఎల్లయ్య, ఆర్డీవో జయ చంద్రారెడ్డి

**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 02**

రాబోయే సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో వెల్దుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో కీలక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య మరియు తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. నామినేషన్ దశలో అభ్యర్థులకు వచ్చే సందేహాలను వెంటనే నివృత్తి చేస్తూ, క్లస్టర్ వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో పత్రాలను ఖచ్చితంగా స్వీకరించాలని సిబ్బందికి ఆదేశించారు. అంతేకాకుండా పోలింగ్ రోజు ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వయో వృద్ధులు, దివ్యాంగ ఓటర్ల కోసం ప్రత్యేక సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ లేదా అసాంఘిక పరిస్థితులు చోటు చేసుకోకుండా పోలీసులు, సంబంధిత శాఖలు ముందస్తు గానే జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీవో తెలిపారు. శాంతి పూర్వకంగా ఓటింగ్ నిర్వహించడానికి ప్రజలు, రాజకీయ నేతలు తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ నవీన్, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.